ఎవరైనా ఉపవాసంలో ఉండగా మర్చిపోయి తిన్నా లేదా తాగినా, అతను తన ఉపవాసాన్ని పూర్తిగా కొనసాగించాలి. ఎందుకంటే అతనికి ఆహారం, పానీయం ఇచ్చింది స్వయంగా అల్లాహ్ యే

అబూ హురైరహ్ రదియల్లాహు అన్హు ఉల్లేఖన, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహ వసల్లం ఇలా పలికినారు: "ఎవరైనా ఉపవాసంలో ఉండగా మర్చిపోయి తిన్నా లేదా తాగినా, అతను తన
ఉపవాసాన్ని పూర్తిగా కొనసాగించాలి. ఎందుకంటే అతనికి ఆహారం, పానీయం ఇచ్చింది
స్వయంగా అల్లాహ్ యే."
[ప్రామాణికమైన హదీథు] [అల్ బుఖారీ మరియు ముస్లిం నమోదు చేసినారు]

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా స్పష్టం చేసినారు: ఎవరైనా ఉపవాసం (ఫర్జ్ అయినా, నఫిల్ అయినా) లో ఉండగా మర్చిపోయి తినినా లేదా తాగినా సరే, అతను తన ఉపవాసాన్ని కొనసాగించాలి; ఉపవాసాన్ని విడిచిపెట్టకూడదు. ఎందుకంటే అతను ఉపవాసాన్ని ఉల్లంఘించాలనే ఉద్దేశంతో తినలేదు. ఇది అల్లాహ్ నుండి వచ్చిన దీవెన; అతనికి తినిపించినది, త్రాపించినది స్వయంగా అల్లాహ్ యే.

http://sunnah.global/hadeeth/te/show/4525